ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 11-9-2025 సంపుటి : 1 సంచిక :89 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## నేపాల్ ప్రధాని ఓలీ రాజీనామా.. సైన్యం చేతుల్లోకి పగ్గాలు..!

హిమాలయ దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం ముదురుతోంది.

సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. నేపాల్ లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.



హిమాలయ దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం ముదురుతోంది. సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. నేపాల్ లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో ప్రధాని పదవికి మిగతా 2లో

## 'భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి.

భారత వలసదారులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ జసింటా నంపిజిన్‌పా ప్రైస్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సూచించారు.




భారత వలసదారులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ జసింటా నంపిజిన్‌పా ప్రైస్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవన వ్యయాలకు మిగతా 2లో

### ఆర్‌ఎస్‌ఎస్ వాదికి ఓటు వేయించిన మూడు పార్టీల

# అధ్యక్షులు చరిత్రహీనులు

ఉపరాష్ట్రపతి ఎన్నిక... టీడీపీ, వైసీపీ, జనసేనపై షర్మిల ఫైర్

తెలుగు బిడ్డకు కాకుండా బీజేపీ అభ్యర్థికి ఓటేశారని విమర్శ

మోదీ ప్రయోజనాల కోసమే మూడు పార్టీలు పనిచేశాయని ఆరోపణ

జగన్ తన కేసుల నుంచి బయటపడేందుకే కేంద్రానికి దాసోహమన్న షర్మిల

రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు, పవన్ తాకట్టు పెట్టారని ధ్వజం



ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏపీలోని ప్రధాన పార్టీల వైఖరిపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలుగు వ్యక్తి అయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకుండా, బీజేపీ-ఆర్ఎస్ఎస్ అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు తెలుగు జాతికి తీరని ద్రోహం చేశాయని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఈ చర్యను తెలుగు జాతికి చీకటి రోజుగా ఆమె అభివర్ణించారు."తెలుగు జాతికి నేడు చీకటి రోజు. ఆత్మగౌరవమే అజెండా అని టీడీపీ, పదవుల కన్నా మిగతా 2లో

న్యాయం, నిజం కోసం పోరాటం కొనసాగిస్తాం అని స్పష్టీకరణ

ప్రజలపై నాన్న నమ్మకమే మాకు స్ఫూర్తి అని వెల్లడి

తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు.

"రెండేళ్ల క్రితం.. ఇదే రోజున... మా నాన్న చంద్రబాబు గారిని అన్యాయంగా అరెస్ట్ చేశారు అంటూ ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.

ఈ ఘటన మా కుటుంబంలోనే కాదు, ప్రజాస్వామ్యంలోనే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది.

ఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెళ్లారు.

రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు ఇటీవల జన్మించిన బాబుకు లోకేశ్ ఆశీస్సులు అందజేశారు.

కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానంపై కూడా నారా లోకేష్ ఈ ఇంటర్వ్యూలో స్పందించారు.

### రెండేళ్ల క్రితం ఇదే రోజున మా నాన్నను

# అన్యాయంగా అరెస్ట్ చేశారు

రామ్మోహన్ నాయుడు కుమారుడికి లోకేశ్ ఆశీస్సులు

తండ్రి చంద్రబాబు అరెస్టును గుర్తుచేసుకున్న నారా లోకేశ్

చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తి

ప్రజాస్వామ్యానికే అది ఒక చీకటి అధ్యాయం అని వ్యాఖ్య

ఆనాటి బాధ ఇప్పటికీ ఉంది

ఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెళ్లారు.రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు ఇటీవల జన్మించిన బాబుకు లోకేశ్ ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా బాబును ఎత్తుకొని ముద్దాడారు. అక్కడే ఉన్న మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి సతీమణి బండారు మాధవీలత క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.



తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. "రెండేళ్ల క్రితం.. ఇదే రోజున... మా నాన్న చంద్రబాబు గారిని అన్యాయంగా అరెస్ట్ చేశారు అంటూ ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ ఘటన మా కుటుంబంలోనే కాదు, ప్రజాస్వామ్యంలోనే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది. మిగతా 2లో

## జగన్ అన్నదాత పోరు పిలుపుతో కూటమి ప్రభుత్వం వణికిపోతోంది



- రైతుల సమస్యలపై వైసీపీ 'అన్నదాత పోరు' కార్యక్రమం
- రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన వైఎస్ జగన్
- కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని వైసీపీ నేతల ఆరోపణ
- పలువురు వైసీపీ నేతలకు పోలీసుల నోటీసులు జారీ
- యూరియా కొరతపైనే తమ పోరాటమని స్పష్టీకరణ
- ప్రభుత్వంపై మండిపడ్డ వైసీపీ నేత శ్యామల మిగతా 2లో

## సంక్షేమ హాస్టళ్లను చక్కదిద్దుతున్నాం


2లో

- ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద పిల్లలను ఆదుకుంటున్నామని, పేదల పిల్లలకు మంచి చదువు చెప్పించడమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
- ఏ సంక్షేమ హాస్టల్‌కు వెళ్లినా వెళ్లి పరిశీలించడానికి సిద్ధమని హరీష్ రావుకు ఆయన సవాల్ విసిరారు.

### ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే

# పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి

ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం

ఎరువులపై ఏలూరులో మంత్రి నాదెండ్ల సమీక్ష

కొరత లేదు... వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ



రాష్ట్రంలో ఎరువులను అక్రమంగా నిల్వ చేస్తూ, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని మిగతా 2లో

### రైతుల కోసం చంద్రబాబు

# ఒక్క మంచైనా చేశారా?

ఆర్బీకేలు ద్వారా సమయానికి యూరియా విత్తనాలు అందించాము.

అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయాల్లో వినతి పత్రాలను సమర్పించామన్నారు.

రైతాంగ సమస్యలపై కూటమి ప్రభుత్వానికి ముందు చూపులేదని మండిపడ్డారు.



రైతులంటే చంద్రబాబుకు చులకన అంటూ వైఎస్సార్‌సీపీ నేత ఎస్వీ సతీష్‌రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## అంగన్వాడిలకు ఫుడ్ గ్యాప్ ఉండొద్దు.. లోపాలు జరిగితే కఠిన చర్యలు



- అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సకాలంలో అందుతున్నాయా..?, గుడ్లు, పాలు, పప్పు, మంచినూనె, స్నాక్స్, బాలామృతం సరఫరాపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సచివాలయంలో సమీక్ష జరిపారు.పాల సరఫరా లోపం పై మంత్రి సీరియస్‌గా స్పందించారు.
- పాలతో సహా ఎక్కడా ఫుడ్ గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నట్లు వెల్లడి

కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో రూ.1,100 కోట్లతో అంచనాలను రూపొందించగా.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దాన్ని రూ.7,390 కోట్లకు పెంచి ప్రజాధనాన్ని లూటీ చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీ రామారావు ఆరోపించారు.

రూ.16 వేల కోట్లతో పూర్తయ్యే మూసీ సుందరీకరణ ప్రాజెక్టును రూ.లక్షన్నర కోట్లకు పెంచడాన్ని బీఆర్ఎస్ అడ్డుకుందని.. దీంతో రూటు మార్చిన రేవంత్‌రెడ్డి విడతల వారీగా జనం సొమ్మును దోచుకునేందుకే గోదావరి జలాల తరలింపు పనులు మొదలు పెట్టారని ధ్వజమెత్తారు.

'సముద్ర మట్టానికి 618 మీటర్ల ఎత్తున ఉన్న కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను గ్రావిటీ ద్వారా రావల్‌కోల్ చెరువుకు, అక్కడి నుంచి 540 మీటర్ల ఎత్తున ఉన్న గండిపేటకు తరలించడం ద్వారా మూసీతో అనుసంధానం చేసే వీలుంది.

### రూ.1,100 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు

# రూ.7 వేల కోట్లు ఎందుకు?

అంచనాలు పెంచి ప్రజాధనం లూటీ: కేటీఆర్

ఆ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: కేటీఆర్

జనం సొమ్మును దోచుకునేందుకే గోదావరి జలాల తరలింపు

కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో రూ. 1,100 కోట్లతో అంచనాలను రూపొందించగా.. మిగతా 2లో

కాంట్రాక్టర్లకు దోచిపెట్టి కమీషన్లు దండుకునేందుకే సీఎం ఈ పనులు చేపడుతున్నారా? హైదరాబాద్‌కు గోదా వరి జలాల తరలింపులో అవినీతిపై న్యాయ పోరాటం చేస్తాం..'అని కేటీఆర్ చెప్పారు.



## ఏపీలో పరుగులు పెడుతోన్న అభివృద్ధి


2లో

- ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని తెలంగాణ మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.
- ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ చంద్రబాబు ఏపీలో అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారు.

## నేపాల్ ప్రధాని ఓలీ రాజీనామా.. సైన్యం చేతుల్లోకి పగ్గాలు..!

కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. దాంతో ఆ దేశ పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది.దీనికి ముందు ప్రధాని కేపీ శర్మ ఓలీ నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో మాట్లాడారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు, ప్రధాని నివాసం నుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ఆయన అడిగినట్లు పేర్కొన్నాయి. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకువస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. ఓలీ రాజీనామా చేస్తే.. మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైనట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈ తరుణంలోనే రాజీనామా ప్రకటన వెలువడింది.

**ఆర్మీ బ్యారక్స్‌కు వీఐపీలు..**

దేశంలోని అస్థిర పరిస్థితుల వేళ త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. అన్ని విమానాలను రద్దు చేశారు. 300 మంది సైనికులను అక్కడ మోహరించారు. మంత్రులను వారి అధికారిక నివాసాల నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ వద్ద హెలికాప్టర్ల కదలికలు కనిపిస్తున్నాయి. అలాగే రాజధాని కాఠ్‌మాండూలోని ఆర్మీ బ్యారక్స్‌లోకి వీఐపీలను తరలిస్తున్నారు.

## 'భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి.

భారత వలసదారులే కారణమని నిందిస్తూ 'సెంటర్ రైట్ లిబరల్ పార్టీ' కి చెందిన సెనెటర్ జసింటా ప్రైస్ విమర్శలు చేశారు.ఆస్ట్రేలియాలో గత కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జసింటా చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. తమకు ఓట్లు పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ప్రధాని అల్బనీస్‌కు చెందిన 'ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ' పైనా ఆమె విమర్శలు చేశారు. 'ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చు' అని ప్రైస్ వ్యాఖ్యానించారు.సెనెటర్ ప్రైస్ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సొంత పార్టీ కూడా ప్రైస్ వైఖరిని ఖండించింది. ఈ క్రమంలో ప్రైస్ వ్యాఖ్యలపై అల్బనీస్ స్పందించారు. 'భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే చెబుతున్నారు' అని పేర్కొన్నారు.

## జగన్ అన్నదాత పోరు పిలుపుతో కూటమి ప్రభుత్వం వణికిపోతోంది

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వైసీపీ తలపెట్టిన 'అన్నదాత పోరు' కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు వైసీపీ పిలుపునివ్వగా, ఈ క్రమంలో పలువురు వైసీపీ నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వం తమను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు.గత రెండు వారాలుగా రాష్ట్రంలో యూరియా తీవ్ర కొరత నెలకొందని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. ఈ సమస్యపై ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ, రైతులకు అండగా నిలిచేందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్ 'అన్నదాత పోరు' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో నిరసనలు, ధర్నాలు చేపట్టాలని నిర్ణయించారు.అయితే, ఈ నిరసన కార్యక్రమాలను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం పోలీసులను ఉపయోగిస్తోందని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. తమ పార్టీ నాయకులకు పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని పేర్కొంటూ నోటీసులు ఇస్తున్నారని, కార్యక్రమాల్లో పాల్గొనవద్దని రైతులను సైతం బెదిరిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల కూడా తనకు పోలీసులు నోటీసులు ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "వైఎస్ జగన్ అన్నదాత పోరుకు పిలుపునిస్తే కూటమి ప్రభుత్వం వణికిపోతోంది. యూరియా దొరక్క అల్లాడుతున్న రైతుల పక్షాన నిరసన తెలిపే హక్కు కూడా ఈ రాష్ట్రంలో లేదా చంద్రబాబు గారూ?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై ఉక్కుపాదం మోపడం దారుణమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంక్షేమ హాస్టళ్లను చక్కదిద్దుతున్నాం

ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద పిల్లలను ఆదుకుంటున్నామని, పేదల పిల్లలకు మంచి చదువు చెప్పించడమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఏ సంక్షేమ హాస్టల్‌కు వెళ్లినా వెళ్లి పరిశీలించడానికి సిద్ధమని హరీష్ రావుకు ఆయన సవాల్ విసిరారు. ప్రతిరోజూ ఓ అధికారి సంక్షేమ హాస్టల్స్‌కు వెళ్లి పరిశీలించేలా యాక్షన్ ప్లాన్ చేశామని, సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్‌ను ప్రత్యేకంగా నియమిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గురుకులాలపై హరీష్ రావు రాజకీయాలు చేయడం దారుణమని, పేద దళిత, బీసీ పిల్లలతో రాజకీయాలు చేయకూడదని హితవు పలికారు. కుటుంబ తగాదాలతో హరీష్ రావు ఏదో ఒకటి మాట్లాడుతున్నారని, ఆయనకు దమ్ముంటే కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్? చేశారు.పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎన్నడూ గురుకులాలను పట్టించుకోలేదని, ఇరిగేషన్ కోసం రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి కమిషన్లు దండుకున్న ఆయన పేదల పిల్లల గురించి ఆలోచించలేదని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. తాము పెండింగ్‌లో ఉన్న డైట్ ఛార్జీలను క్లియర్ చేశామని మంత్రి లక్ష్మణ్ కుమార్?ఆరోపించారు. కొన్ని చోట్ల పెండింగ్ జీతాలు ఉన్న మాట వాస్తవమే అని, నెలాఖరుకు అంతా క్లియర్ చేస్తామని అన్నారు. గ్రీన్ ఛానల్‌లో జీతాలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని, రూ.200 శాతం డైట్ ఛార్జీలు పెంచామని, డైట్ క్యాలెండర్ ఇచ్చామని మంత్రి లక్ష్మణ్?కుమార్?తెలిపారు.

## ఏపీలో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని తెలంగాణ మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ చంద్రబాబు ఏపీలో అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారు. ప్రధాని మోడీ కూడా ఏపీ అభివృద్ధికి లక్షల కోట్లు కేటాయిస్తున్నారు. ఈ కలయికతో రాష్ట్రం అభివృద్ధి శిఖరాలు అధిరోహిస్తోంది అని మల్లారెడ్డి తెలిపారు. ప్రతి ఏడాది తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకునే ఆనవాయితీ ఉందని ఆయన తెలిపారు. గత ఏడాది స్వామివారిని దర్శించుకున్నప్పుడు విద్యా రంగం అభివృద్ధి కావాలని కోరుకున్నానని, తన ఆధ్వర్యంలో దేశంలోనే మూడు ప్రముఖ డీమ్డ్ యూనివర్శిటీలు విజయవంతంగా నడుస్తున్నాయని చెప్పారు. తెలంగాణలో గత పదేళ్ల పాలనలో మాజీ సీఎం కేసీఆర్ అపూర్వమైన అభివృద్ధిని సాధించారని మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో రియల్ ఎస్టేట్ మార్కెట్ కాస్త మందగించిందని, గతంలో ఆంధ్రాలో ఉన్న ఆస్తులను విక్రయించి హైదరాబాద్‌కు వచ్చేవారు కానీ ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు.

## అంగన్వాడిలకు ఫుడ్ గ్యాప్ ఉండొద్దు.. లోపాలు జరిగితే కఠిన చర్యలు

అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సకాలంలో అందుతున్నాయా..?, గుడ్లు, పాలు, పప్పు, మంచినూనె, స్నాక్స్, బాలామృతం సరఫరాపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సచివాలయంలో సమీక్ష జరిపారు.పాల సరఫరా లోపం పై మంత్రి సీరియస్‌గా స్పందించారు. పాలతో సహా ఎక్కడా ఫుడ్ గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారుల నివేదిక ప్రకారం పాలు మినహా మిగిలిన వస్తువులన్నీ 98 శాతం పైగా సరఫరా అవుతుండగా, పాలు మాత్రం గత నెలలో 58 శాతం మాత్రమే సరఫరా అయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ సృజన, సిబ్బంది పాల్గొన్నారు. శాఖలో జరుగుతున్న పనుల పురోగతిపై, అమలవుతున్న పథకాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. గుడ్ల సరఫరాలో కలర్ కోడింగ్ తప్పనిసరి అని మంత్రి స్పష్టం చేస్తూ, ప్రతి పది రోజులకు ఒకసారి ఏజెన్సీలు గుడ్లు సరఫరా చేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో కాంట్రాక్టులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

## ఆ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయమే

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదాయ వనరుగా ఉన్న మద్యం అమ్మకాలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలనే చర్చ చాలాకాలంగా జరుగుతోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు చేపట్టి శ్లాబులను కుదించిన విషయం తెలిసిందే. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి మధ్యతరగతి జీవులకు ఊరట లభిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ క్రమంలోనే మద్యంను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్న డిమాండ్ పై మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. ఆ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయమేనని స్పష్టం చేశారు. మద్యాన్ని జీఎస్టీ పరిధిలోకి చేర్చాలా వద్దా అనే విషయంపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో తాను స్పందించేందుకు ఏమీలేదని తేల్చిచెప్పారు.ప్రస్తుత చట్టాల ప్రకారం.. మద్యం తయారీ, అమ్మకాలపై పన్ను విధించే అధికారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకే ఉంది. మద్యం తయారీపై ఎక్సైజ్ సుంకం విధించడం, మద్యం అమ్మకాలపై వ్యాట్ ద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతోంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే మద్యం తయారీ, అమ్మకం ప్రభుత్వాలకు కీలక ఆదాయ వనరుగా మారింది. ఈ నేపథ్యంలో మద్యంను జీఎస్టీ పరిధిలోకి చేర్చితే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆదాయానికి భారీగా గండిపడుతుంది. అందుకే ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరిస్తున్నాయి.

# రెండేళ్ల క్రితం ఇదే రోజున మా నాన్నను అన్యాయంగా అరెస్ట్ చేశారు

ఆ బాధ ఇప్పటికీ మిగిలే ఉంది... అయినప్పటికీ మా సంకల్పం మరింత బలపడింది. ఆయన ధైర్యం, హుందాతనం, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అచంచలమైన నమ్మకం... న్యాయం, సత్యం కోసం మా పోరాటానికి స్ఫూర్తినిస్తోంది" అంటూ లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు.ఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెళ్లారు.రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు ఇటీవల జన్మించిన బాబుకు లోకేశ్ ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా బాబును ఎత్తుకొని ముద్దాడారు. అక్కడే ఉన్న మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి సతీమణి బండారు మాధవీలత క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు రెండు కళ్లు ఏపీపైనే అంటూ ఏపీ మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్ 2025 ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరై కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చి అందరిని ఆకట్టుకున్నారు నారా లోకేష్. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తుందని.. కీలక ప్రకటన చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ కు తమ మద్దతు ఉంటుందని వివరించారు.

### దేశ రాజకీయాల్లోకి చంద్రబాబు రావడంపై నారా లోకేష్ క్లారిటీ

దేశ రాజకీయాల్లోకి చంద్రబాబు నాయుడు వస్తారా? అని ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రశ్నించారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ... ప్రస్తుతం చంద్రబాబు నాయుడు రెండు కళ్ళు కూడా ఏపీ పైనే ఉన్నాయని తెలిపారు. ఏపీ ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని క్లారిటీ ఇచ్చారు. ఏపీని అభివృద్ధి చేసిన తర్వాతే.. ఏదైనా అని వివరించారు.

### నూతన జాతీయ విద్యా విధానంపై రియాక్ట్

కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానంపై కూడా నారా లోకేష్ ఈ ఇంటర్వ్యూలో స్పందించారు. కేంద్రం తీసుకువచ్చిన ఈ నూతన విద్యా విధానాన్ని సమర్థిస్తున్నట్లు వెల్లడించారు. నూతన విద్యా విధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ కూడా... హిందీని ఎక్కడ తప్పనిసరి చేయలేదని నారా లోకేష్ క్లారిటీ ఇచ్చారు. తాను మూడు భాషలు నేర్చుకున్నానని... తన కొడుకు కూడా త్వరలో నేర్చుకుంటాడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే సమయంలో మాతృభాష తెలుగును తాము గౌరవిస్తామని చెప్పుకొచ్చారు.

### 2029 తర్వాత కూడా మోడీ తోనే ప్రయాణం

ఎన్డీఏ కూటమి నుంచి బయటకు వెళ్తారా అని ఓ జర్నలిస్టు అడగగా... దానికి చాలా సున్నితంగా ఆన్సర్ ఇచ్చారు మంత్రి నారా లోకేష్. 2029 వరకు... బిజెపితో తమ ప్రయాణం కొనసాగుతుందని వివరణ ఇచ్చారు. ఆ తర్వాత కూడా బిజెపితోనే నడుస్తామని కుండబద్దలు కొట్టారు. అదే సమయంలో ఏపీకి కావాల్సిన నిధులను... సాధిస్తామని కూడా తెలిపారు.

ఏపీ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

చంద్రబాబు నాయకత్వంలో... స్కిల్ డెవలప్మెంట్ పైన దృష్టి పెడతామని వెల్లడించారు. కుల గనన కంటే నైపుణ్య గణన ఎంతో ముఖ్యమన్నారు. యువతలో టాలెంట్ గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంచి మంచి పరిశ్రమలు తీసుకురావడమే కాకుండా... యువతకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా చర్యలు చేపడతామన్నారు.మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవు..' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.గోదావరి రెండు, మూడో దశ తాగునీటి సరఫరా, మూసీ నది పునరుజ్జీవం పథకాలకు గండిపేట వద్ద ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.

'శ్రీపాద ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలిస్తున్నాం. కానీ ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి సీఎం వైఎస్సార్ చొరవతోనే కృష్ణా, గోదావరి జలాలు హైదరాబాద్‌కు వచ్చాయి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మరోసారి గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడింది. వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతోందంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టే కారణం. నగరానికి ప్రతి ఏటా 3 శాతం చొప్పున వలసలు పెరుగుతున్నాయి. జనాభా కోటిన్నర దాటడంతో అందుకు తగ్గట్టుగా భవిష్యత్తు ప్రణాళికలు అవసరం..' అని సీఎం పేర్కొన్నారు. 'గోదావరిపై తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత%-%చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తాం. దివంగత వైఎస్సార్ తుమ్మిడిహెట్టి వద్దే దీనిని ప్రారంభించారు. అయితే గత బీఆర్ఎస్ పాలకులు కాసుల కక్కుర్తితో తలను తొలగించి చేవెళ్ల, తాండూరు, పరిగికి సాగునీరు అందకుండా చేశారు. త్వరలో ఈ ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర సీఎంను కలిసి చర్చించి ఒప్పిస్తాం..' అని రేవంత్ చెప్పారు.

# రూ.1,100 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు రూ.7 వేల కోట్లు ఎందుకు?

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దాన్ని రూ.7,390 కోట్లకు పెంచి ప్రజాధనాన్ని లూటీ చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీ రామారావు ఆరోపించారు. రూ.16 వేల కోట్లతో పూర్తయ్యే మూసీ సుందరీకరణ ప్రాజెక్టును రూ.లక్షన్నర కోట్లకు పెంచడాన్ని బీఆర్ఎస్ అడ్డుకుందని.. దీంతో రూటు మార్చిన రేవంత్‌రెడ్డి విడతల వారీగా జనం సొమ్మును దోచుకునేందుకే గోదావరి జలాల తరలింపు పనులు మొదలు పెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.

న్యాయ పోరాటం చేస్తాం..

'సముద్ర మట్టానికి 618 మీటర్ల ఎత్తున ఉన్న కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను గ్రావిటీ ద్వారా రావల్‌కోల్ చెరువుకు, అక్కడి నుంచి 540 మీటర్ల ఎత్తున ఉన్న గండిపేటకు తరలించడం ద్వారా మూసీతో అనుసంధానం చేసే వీలుంది. అయినా 560 మీటర్ల ఎత్తులో ఉన్న మల్లన్నసాగర్ నుంచి నీటిని తరలించేలా ప్రతిపాదనలు మార్చి నీటి శుద్ధి కేంద్రాలు, పంప్ హౌస్‌లు ఎవరి లాభం కోసం కడుతున్నారో ప్రభుత్వం చెప్పాలి. కాంట్రాక్టర్లకు దోచిపెట్టి కమీషన్లు దండుకునేందుకే సీఎం ఈ పనులు చేపడుతున్నారా? హైదరాబాద్‌కు గోదా వరి జలాల తరలింపులో అవినీతిపై న్యాయ పోరాటం చేస్తాం..'అని కేటీఆర్ చెప్పారు.

కుర్చీ కాపాడుకునేందుకే..

'కాళేశ్వరం ప్రాజెక్టును విఫల పథకంగా ప్రచారం చేసిన రేవంత్, కాంగ్రెస్ నేతలు ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పాలి. కాళేశ్వరం ప్రాజెక్టు మీద సీబీఐ విచారణకు ఆదేశించిన రేవంత్‌రెడ్డి.. అదే ప్రాజెక్టు ఆధారంగా నిర్మించిన మల్లన్నసాగర్, మూసీ నదుల అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అయితే కాళేశ్వరంపై చెప్పిన అబద్ధాలను కప్పి పుచ్చుకునేందుకు మల్లన్నసాగర్‌కు బదులుగా గండిపేట దగ్గర శంకుస్థాపన చేశారు. కేంద్ర ప్రభుత్వం బ్లాక్ లిస్టు చేసిన కాంట్రాక్టు కంపెనీకి. రేవంత్ తాను నిర్వహిస్తున్న మున్సిపల్ శాఖలో అంతర్భాగమైన హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బోర్డు నుంచి రూ.7 వేల కోట్ల విలువైన కాంట్రాక్టును ఇచ్చారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి మూటలు పంపి, వాటాలు పంచి తన సీఎం కుర్చీని కాపాడుకునేందుకే ఇదంతా చేస్తున్నారు..'అని మాజీమంత్రి ఆరోపించారు.

యూరియా కొరతపై స్పందించని బీజేపీ, కాంగ్రెస్

'ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇద్దరూ మంచి అభ్యర్థులే. అయితే మేము రాష్ట్రంలో ప్రధాన సమస్యగా ఉన్న యూరియా కొరతపై బీజేపీతో పాటు కాంగ్రెస్ కూడా స్పందించక పోవడంతో ఉప రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాం. నోటా ఉంటే దానికే వేసేవాళ్లం కానీ, ఆ అవకాశం లేనందున ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నాం.

కవిత విషయంలో అవసరమైన నిర్ణయం తీసుకున్నాం..

ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ వేదికపై, అంతర్గతంగా చర్చించి అవసరమైన నిర్ణయం తీసుకున్నాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఓ టీవీ చర్చలో అంగీకరించి అప్రూవర్‌గా మారాడు. నేరాంగీకారం తర్వాత ఇంకా విచారణ ఎందుకు? వేటు వేయాల్సిందే. మహారాష్ట్ర పోలీసులు ఫ్యాక్టరీ కార్మికులుగా అవతారం ఎత్తి తెలంగాణలో రూ.12 వేల కోట్లు విలువైన డ్రగ్స్‌ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయి? డ్రగ్స్ వ్యవహారంలో సీఎం రేవంత్‌కు ముడుపులు ముట్టినందునే తెలంగాణ పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించారా?..'అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు జి.జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ వాదికి ఓటు వేయించిన మూడు పార్టీల అధ్యక్షులు చరిత్రహీనులు

జాతి ప్రయోజనం ముఖ్యమని జనసేన, తెలుగే లెస్స అని చిలక పలుకులు పలికిన వైసీపీ... తెలుగు జాతికి చేసింది నేడు తీరని ద్రోహం. రాజకీయాలకు అతీతంగా, అత్యున్నత పదవికి తెలుగు బిడ్డ పోటీ పడితే, ఆర్ఎస్ఎస్ వాదికి ఓటు వేయించిన మూడు పార్టీల అధ్యక్షులు చరిత్రహీనులు. తెలుగు ప్రజల ప్రయోజనాల కన్నా.. స్వలాభమే ధ్యేయంగా.. మత పిచ్చి మోదీ గారికి మోకాళ్లొత్తడమే లక్ష్యంగా టీడీపీ, వైసీపీ, జనసేన చేసిన నీచ రాజకీయాలను చరిత్ర ఎన్నటికీ క్షమించదు.ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ-ఆర్ఎస్ఎస్ అభ్యర్థికి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు ఓటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి ఓటు వేయకపోవడం అత్యంత బాధాకరం. తెలుగు పార్టీలు తెలుగు బిడ్డకు మద్దతుగా నిలవకపోవడం అత్యంత దురదృష్టకరం. జాతీయ స్థాయిలో తెలుగు జాతికి జరిగిన ఘోర అవమానం. చంద్రబాబు గారిని, జగన్ మోహన్ రెడ్డి గారిని, పవన్ కల్యాణ్ గారిని సూటిగా ప్రశ్నిస్తున్నాం. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కంటే మోదీ గారితో స్వప్రయోజనమే మీకు ముఖ్యమా...? పోటీలు పడి మోదీ దగ్గర మోకరిల్లాల్సిన ఖర్మ ఎందుకు పట్టింది..? రాష్ట్రానికి బీజేపీ చేసిన మోసం మీకు కనిపించలేదా...? 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మించి గొంతు కోసిన విధానం గుర్తుకు రాలేదా...? ఢిల్లీని మించిన రాజధాని కడతామని 11 ఏళ్లుగా దగా పడ్డామని అనిపించలేదా...? రాష్ట్ర జీవనాడి పోలవరంలో జీవం తీసేస్తే మీలో చలనం లేదా...? విశాఖ స్టీల్ ను పబ్లిక్ గా అమ్ముతుంటే మీకు రోషం లేదా...? దీనికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. మీరు ఎలాగో కీలుబొమ్మలు... కనీసం సుదర్శన్ రెడ్డి గారిని గెలిపించుకుంటే రాష్ట్రం గురించి అడిగే స్వరం ఢిల్లీలో ఉండేదన్న సోయి లేకపోవడం బాధాకరం.కూటమి పార్టీలతో తోడుగా పోటీపడి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసినందుకు వైసీపీ సిగ్గుపడాలి. ప్రతిపక్షంలో ఉంటూ, ప్రతిపక్షాల అభ్యర్థిని కాదని అధికార పక్షానికి మద్దతు ఇవ్వడం ప్రపంచంలోనే ఇదొక వింత. ఇక రాష్ట్రంలో వైసీపీకి ప్రతిపక్షం, ప్రజల పక్షం అని చెప్పుకోవడానికి అర్హత లేదు. అపోజిషన్ ముసుగులో రాష్ట్రంలో జగన్ గారు కూడా బీజేపీ పక్షమే. బీజేపీకి అవసరమైనపుడు పనికొచ్చే పక్షమే. ఐదేళ్లలో దోచుకున్నది దాచుకోవడానికి కేంద్రానికి బానిస అయ్యారు. కేసులకు భయపడి మోదీ గారికి దాసోహం అన్నారు. తనను తాను రక్షించుకునేందుకు దత్తపుత్రుడిగా అవతారం ఎత్తి తెలుగు జాతికి జగన్ గారు నేడు చేసింది తీరని ద్రోహమే" అంటూ షర్మిల నిప్పులు చెరిగారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉప రాష్ట్రపతిగా ఎన్నికైతే ఆ పదవికి వన్నె తెస్తారు' అని కవిత అన్నారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి గా గెలవాలని కోరుకుంటున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.అనేక ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలిపిన అభ్యర్థి గెలవాలని కోరుకోవడం సానుకూల ప్రాంతీయ వాదం అవుతుందన్నారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ బిడ్డకు అవకాశం వచ్చిందని, సుదర్శన్ రెడ్డి గెలిస్తే వైస్ ప్రెసిడెంట్ పదవికి వన్నెతెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవాళ జూబ్లీహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో మాట్లాడిన కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాగృతిలో గత కొంత కాలంగా జరుగుతున్న పరిణామాలను చూస్తున్నారు. మేమంతా అంతర్గతంగా చర్చించుకున్నాం. తెలంగాణలో ఉన్నతమైన ఆశయాలు, లక్ష్యంతో అడుగు వేయాలనే ఆలోచనలో ఉన్నామని చెప్పారు. అయితే ఇవాళ జరుగుతున్న ఉప రాష్ట్రపతి పోలింగ్ కు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉన్న నేపథ్యంలో కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఇంట్రెస్టింగ్ గా మారాయి.

# రైతుల కోసం చంద్రబాబు ఒక్క మంచైనా చేశారా?

కూటమి పాలనలో రైతులు అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వైఎస్‌జగన్ హయాంలో రైతుల ఇంటి వద్దకే ఎరువులు వచ్చేవి. రైతుల పట్ల చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు" అని ఆయన దుయ్యబట్టారు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయాల్లో వినతి పత్రాలను సమర్పించామన్నారు. రైతాంగ సమస్యలపై కూటమి ప్రభుత్వానికి ముందు చూపులేదని మండిపడ్డారు. వైఎస్ జగన్ పాలనలో ఏనాడు రైతు ఇబ్బంది పడలేదు. ఆర్బికేలు ద్వారా సమయానికి యూరియా విత్తనాలు అందించాము. రైతులకు డోర్ డెలివరీ చేసి యూరియా విత్తనాలు అందించిన చరిత్ర వైఎస్సార్‌సీపీది.. ఎకరా ఉన్నా.. అర ఎకర ఉన్నా.. 5 ఎకరాలు ఉన్నా 10 ఎకరాలు ఉన్న ఒక బస్తా యూరియా మాత్రమే ఇస్తున్నారు. కుటమి పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదు.మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులను ప్రభుత్వం హేళనగా మాట్లాడం దారుణమన్నారు. దళారీ వ్యవస్థ పెరిగిపోయింది. పండించిన రైతుకి గిట్టుబాటు ధర మాత్రం దక్కడం లేదు. ప్రజలకు ధరలు అందడం లేదుజ రైతులు లాభపడింది లేదు. ప్రజలు కూడా నష్టపోతున్నారు. మరి ఆ డబ్బు అంతా ఎక్కడికి పోతుంది.? రైతులను నడ్డి విరిచే విధంగా ఈ కూటమి ప్రభుత్వం తీరు ఉంది. వైఎస్ జగన్ ప్రభుత్వంలో రైతులకు స్వర్ణయుగంగా ఉండేది. వెన్నుముక అయినా రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం. ఏడాదిన్నర అయినా కూడా పూర్తి స్థాయిలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేని పరిస్థితి. రైతు పక్షాన పోరాటం చేస్తుంటే కూటమి ప్రభుత్వం ఆంక్షల పేరుతో నిర్బంధించడం దురదృష్టకరం. యూరియా సహా రైతులుకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలి. బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలి. ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఉచిత పంటల బీమాను పునరుదించి అందరికి వర్తింపజేయాలి. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలి.అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది. వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కొరతను బఫేలా చూడటం దారుణం. యూరియా బ్లాక్‌లో అమ్ముకొంటున్నారు. యూరియా ద్వారా రూ.300 కోట్లు బ్లాక్ మార్కెట్ దోచుకున్నారు. రైతుల సమస్యలు యూరియా కొరతపై ఆర్డీవో వినతి పత్రం సమర్పించాము. కరోనా సమయంలో కూడా రైతులకు అండగా వైఎస్ జగన్ నిలిచారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు.యూరియా కొరతపై రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. రైతులు యూరియా కోసం నిలబడితే బఫే కోసం క్యూలో నిలబడ్డారని వ్యవసాయ శాఖ మంత్రి అనడం చాలా దారుణమన్నారు. యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారుపరీక్షల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని అభ్యర్థుల ఫిర్యాదులపై విచారణ జరిపిన హైకోర్టు, జనరల్ మెరిట్ లిస్టును రద్దు చేస్తూ ఎనిమిది నెలల్లో రివాల్యుయేషన్ పూర్తి చేయాలని టీఎస్‌పీఎస్సీకి ఆదేశాలు జారీ చేసింది.ఆ గడువులో రీవాల్యుయేషన్ సాధ్యం కాకపోతే కొత్తగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేసింది.

# ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి

ప్రభుత్వం నిర్ణయించింది. అలాంటి అక్రమార్కులపై సాధారణ 6ఏ కేసులు కాకుండా, నేరుగా పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో యూరియా కొరత ఉందంటూ వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా కథనాలు, రాజకీయ ప్రత్యర్థుల దుష్ప్రచారం కారణంగా రైతులు ఆందోళనకు గురై అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేస్తున్నారని, దీనివల్లే అక్కడక్కడా తాత్కాలిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ సీజన్‌లో జిల్లాకు 33,762 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటికే 32,757 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని, మరో రెండు రోజుల్లో అదనంగా 2,200 టన్నులు అందుబాటులోకి వస్తాయని గణాంకాలతో సహా తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అధికంగానే ఎరువులను అందించామని గుర్తుచేశారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తూ, యూరియా కొరతపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతు సంక్షేమంపై వైఎస్ఆర్‌సీపీకి చిత్తశుద్ధి ఉంటే, వారి హయాంలో కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.1674 కోట్ల బకాయిలను ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆ బకాయిలన్నీ చెల్లించి రైతులను ఆదుకుందని తెలిపారు.ఎరువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 29 చెక్‌పోస్టుల వద్ద నిఘాను మరింత పటిష్టం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే 12 కేసులు నమోదు చేశామని, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలను బలోపేతం చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, జిల్లావ్యాప్తంగా 530 పంపిణీ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఎరువులు అందిస్తున్నామని భరోసా ఇచ్చారు. మండల స్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, సమస్యల పరిష్కారం కోసం అధికారుల ఫోన్ నంబర్లను రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని, కొందరు కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. కాగా, ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో ఎన్డీఏ కూటమి ఎంపీలతో సమావేశంలో పలు అంశాలపై ప్రధాని మాట్లాడారు. "దేశవాళీ ఉత్పత్తులకు ఆదరణ పెరిగేలా చూడండి. స్వదేశీ మేళాను ఉద్యమస్థాయికి తీసుకెళ్లండి. విదేశాల అధిక టారిఫ్‌ల వంటి ప్రతికూలతలు, సవాళ్ల సమయంలో భారత్ స్వావలంబన ద్వారా తన శక్తిసామర్థ్యాలను మరింతగా సంతరించుకోవాల్సిన తరుణమిది. మేడిన్ ఇండియా ఉత్పత్తులను ప్రోత్సహించండి.

# టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

- ఉపాధ్యాయులే సమా సమాజ నిర్మాతలు
- జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య

**గాయత్రి వార్తలు:**
స్థానిక లయన్స్ భవన్ లో తొర్రూరు టీచర్స్ 6వ ఇన్స్టాలేషన్ మరియు సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల పురస్కారంలో జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మొదటి ఉపజిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి తమ్మెర లక్ష్మీనరసింహారావు గారితో కలిసి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ టీచర్స్ వారు విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని టీచర్స్ క్లబ్ అయినందున ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా గత సంవత్సరం చింతల సురేష్ అధ్యక్షతన వివిధ పాఠశాలలో స్టడీ మెటీరియల్స్ అందించడం పరీక్షా సామగ్రి అందించడం మౌలిక వసతుల కల్పనలో కృషి చేయడం చాలా అభినందనీయం అన్నారు వీటితో పాటు పర్యావరణ పరిరక్షణ హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం ఆరోగ్య సమాజం నిర్మించడంలో భాగంగా డయాబెటిక్ క్యాంపులు నిర్వహించడం పలు సందర్భాలలో అన్న ప్రసాదన్న వితరణ పేద మహిళలకు చీరల పంపిణీ పాఠశాలను విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు నూతనంగా కార్యవర్గం చింతల సురేష్ ఆర్థిక సహకారంతో చిట్యాల పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు బ్యాగులు మరియు నిరుపేద మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ అవసరార్థులకు అనాథలకు సహాయ సహకారాలు అందించడమే లయనిజం యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే కాలంలో తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు సహాయం అందించడంలో కృషి చేస్తానని అన్నారు తొర్రూర్ లోని లయన్స్ భవన్ లో డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ రీజియన్ 6, జోన్ 2 పరిధిలో, ఈరోజు 6వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం టీచర్స్ దే



కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఈ సంవత్సరానికి రాబోయే సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు

లయన్ ఎద్దు వెంకన్న అధ్యక్షుడిగా, లయన్ ఇల్లందుల శ్రీనివాస్ జనరల్ సెక్రటరీగాతోట రమేష్ కోశాధికారి గా బాధ్యతలు స్వీకరించారు ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి పెద్ద వంగర మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్ దంతాలపల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి హాజరై టీచర్స్ క్లబ్ తొర్రుర్ వారిచే గుర్తించబడిన 16 మంది ఉపాధ్యాయులను లయన్ పెద్దలతో కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా లయన్ లీడర్స్ ప్రకాశం రమణారెడ్డి వెంకటరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రేగూరి వెంకన్న రీజియన్ చైర్మన్ దామెర సరేష్ చిదిరాల నవీన్ , డాక్టర్ నాగవాణి , వివిధ క్లబ్బుల అధ్యక్షులు సూరం రామ నరసయ్య, తుమ్మూరు శ్రీదేవి, తల్లాడ హిరదర్, టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్ రెడ్డి ,కొలుపుల వీరన్న ,వెలిదే సురేష్ పూర్వ అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య ,కొలువుల శ్రీనివాస్ ,కిషన్ నాయక్ ,బా తుక బుచ్చిరామయ్య ,గుర్రం వెంకన్న తదితరులుహాజరై, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారులి

# సెప్టెంబర్ 15 న ఎమ్మార్వో ల ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మాదిగ

**గాయత్రి వార్తలు:**
ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈరోజు ములుగు మండల కేంద్రంలో జరిగిన వికలాంగుల హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన మొదటి నెల నుంచి వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు 2000 చొప్పున వికలాంగులకు 4016 నుండి 6016 ఇస్తామని చేయూత వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులకు అందరికీ 2016 నుండి 4016 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పింఛన్లు ఇవ్వకపోవడం ప్రభుత్వం ఈ రాష్ట్రంలో వృద్ధులను వికలాంగులను మోసం చేయడమైనది అన్నారు. గత రెండు నెలల నుంచి వికలాంగులు వితంతువులు వృద్ధులు చేయూత పింఛన్దారులందరూ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని పోరాటం చేస్తుంటే కనీసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వానికి కండ్లు కనబడుట లేవని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఈనెల 15 న అన్ని మండల కేంద్రం ఎమ్మార్వో



ఆఫీసుల ముట్టడి ని పెద్ద ఎత్తున దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. వృద్ధులు వితంతువులు వికలాంగులు చేయూత పింఛిందారులందరి తో పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలకేశ్వరం సత్తయ్య గుర్రాల యాదయ్య తీగుళ్ల వైకుంఠం తీగుళ్ల సత్తయ్య సాకలి చంద్రయ్య, కుతాడి శ్రీనివాస్, గండరి నర్సయ్య, గుర్రాల యాదగిరి, దర్శనం సత్తయ్య, బ్యాగరి పెంటయ్య, సాకలి సత్తయ్య అలియాబాద్ నర్సయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలా పై బస్తీ బాట... మారబోయిన రవి యాదవ్

**గాయత్రి వార్తలు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి అండర్ పాస్ బిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఉదయం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు,అక్కడినుండి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ చందానగర్ అండర్పాస్ రైల్వే




బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి. స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పనితీరు బాగాలేదని చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి సమస్య పూర్తి పరిష్కారం కావాలని కోరారు, మున్సిపాలిటీ వాళ్లు పాటించుకోవట్లేరు, ప్రభుత్వం పాటించుకోవట్లే, మరి మా బతుకులకి విలువ లేదా అని ఆవేదన పడుతున్నారు పాపిరెడ్డి ప్రజలు, కెసిఆర్ తెచ్చిన పదేండ్ల పాలనలో చేసిన రోడ్డులో ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి కాంగ్రెస్ చేసింది అని చెప్పుకొచ్చారు, బి ఆర్ ఎస్ వాళ్లు వచ్చి ఫోటోలు దిగి పోతున్నారు అని అన్నారు మరి ఇపుడు కనులకి కనిపిస్తలేదా అని కార్పొరేటర్ ని ఎమ్మెల్యే గాంధీని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, స్వామీనాథ్,వెంకటరెడ్డి, చారీ, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్,గడ్డం శ్రీనివాస్,సురేష్ యాదవ్,గడ్డం మహేష్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, జంగయ్య, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, రవి, మజీద్, వెంకటేష్,నర్సింహా, రామదేవి, స్వరూప, శశికల, దివ్య, నిరూప, అనిత, రాజేశ్వరి,ఆశ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

- భూమికోసం, భుక్తి కోసం పోరాడిన వీర వనిత
- తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో కీలక పాత్ర
- యువత వీరనారి చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలి
- పాపోళ్ల రాజు

**గాయత్రి వార్తలు:**
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రంలో బుధవారం నాడు వీర నారీ చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని పాపోళ్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం సమాజంలో అణగారిన వర్గాల కోసం పోరాడిన వీర వనిత అని, సాయుధ తెలంగాణ పోరాట ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆనాటి సమాజంలో మహిళలు వంటింటికే పరిమితమైన కాలంలో పురుష సమాజాన్ని సాంఘిక దురాచారాలను అన్నింటిని ఎదుర్కొని తను నమ్మిన సిద్ధాంతాల కొరకు కట్టె కాలే వరకు పోరాడిన వీర వనిత, ధీర శాలి చాకలి ఐలమ్మ



అని అన్నారు. చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, యువత వీరనారి చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కుక్ రజక సంఘం అధ్యక్షులు కర్రోళ్ల కరుణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బురి మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, లింగ సత్యనారాయణ, నాయకులు అజయ్ రెడ్డి, బాపురెడ్డి, సంజీవరెడ్డి, సుధాకర్, రజక సంఘం సభ్యులు కర్రోళ్ల నవీన్, తులసి, కర్ణాకర్, ఏరోళ్ల మల్లేశం, బాలరాజు, బాబు, చింటు, వంశీ, గణేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జన సైనిక కుటుంబానికి 5 లక్షలు చెక్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



శ్రీకాళహస్తి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీల సభ్యుడు తిరుకాల సోమయ్య ప్రమాదవశాత్తు అకాల మరణం చెందగా, వారి కుటుంబానికి జనసేన పార్టీ తరపున రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ ప్రెసిడెంట్ టీం సభ్యులు మరియు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి గారు జనసేన నాయకుల సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ కార్యకర్తల కోసం ఎంతో ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమాద బీమా పథకాన్ని అమలు చేశారు అని, కార్యకర్తలు ఏవైనా అనుకోని ప్రమాదాలకు గురైన పక్షంలో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా వారు తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, విజయకుమార్, ఈర్ల చిరంజీవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# స్టెప్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
ఈ రోజు శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు, స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్, ఏఎన్ఎం మౌనిక, ఓఆర్డబ్ల్యూస్ కళావతి, సునీత, దేవేంద్రతో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పి.ఆర్.సి కమిటీని నియమించాలి - ఎస్.టి.యు డిమాండ్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
ఈరోజు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం శ్రీకాళహస్తి మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యల సేకరణ, సభ్యత్వ స్వీకరణ కార్యక్రమం జరిగినది .ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేడం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఆలత్తూరు జగన్నాథం గారు మాట్లాడుతూ పిఆర్సి కమిటీ




వెంటనే నియమించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,దసరా కైనా ఉపాధ్యాయ ,ఉద్యోగ ,కార్మికులకు కరువు భత్యాలు వెంటనే ప్రకటించాలని మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పెండింగ్ బకాయిలు ,రిటైర్మెంట్ ఉద్యోగస్తుల పెన్షన్ గ్రాట్యూటీ చెల్లింపులు ,ఈ ఎల్ నగదు, ఏపీ జిఎల్ ఐ,జడ్పిపిఎఫ్ తదితర రుణాలు బకాయిలు సత్వరమే చెల్లించేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువశ్రీ మురళి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర పెరిమిడి , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ తొండు క్రిష్ణయ్య, శ్రీనివాసులు, గుమ్మడి మురళి ,జిల్లా కార్యదర్శి శ్రీహరి,శ్రీకాళహస్తి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శ్రీ ధన కిషోర్ ,తోటి రమణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులకు బ్రీఫింగ్ ఇచ్చిన జిల్లా ఎస్.పి

- సీసీటీవీ నిఘాలో శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర
- వెంకటగిరి పట్టణంలో 114 సీసీ కెమెరాలతో గట్టి నిఘా కంట్రోల్ రూం ద్వారా నిరంతరం పర్యవేక్షన

**వెంకటగిరి, గాయత్రి వార్తలు:**
వెంకటగిరి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్ష వర్ధన్ రాజు బందోబస్తు విధులు నిర్వర్తించబోయే పోలీస్ అధికారులు, సిబ్బందికి అమ్మవారి జాతర బందోబస్తు విధుల గురించి వేంకటగిరి ఎస్.ఆర్.కళ్యాణమండపం నందు బ్రీఫింగ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భక్తుల రక్షణే ధ్యేయంగా మీకు నిర్దేశించిన విధులను తూచా తప్పకుండా నిర్వర్తించాలన్నారు. జాతరలో ఈరోజు రాత్రి జరిగే ప్రధాన ఘట్టమైన అమ్మవారి ఊరేగింపు, రేపు జరిగే చెంప నరకుడు (నిమజ్జనం) ఊరేగింపు లో అశేషంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పొంగళ్ళు సమర్పించి, మొక్కులు తీర్చుకునే అవకాశం ఉన్నది. ఈ ఊరేగింపు లో ఎలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు ఇతర శాఖల అధికార యంత్రాంగాన్ని సమన్వయ పరచుకుంటూ రాష్ట్ర పండుగ అయిన శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతరను విజయవంతం చేయాలని పోలీసులకు పిలుపునిచ్చారు.



# ‘జై భీమ్’ దర్శకుడితో మోహన్‌లాల్?

‘జైభీమ్’తో ప్రేక్షకుల్ని కదిలించారు దర్శకుడు టీజే జ్ఞానవేల్. గతేడాది ‘వేట్టయన్’తో మరో విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడాయన తన రాబోయే సినిమా కోసం మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్‌తో చేతులు కలిపినట్లు తెలుస్తోంది. తమిళనాడులోని శరవణ భవన్ హోటల్ యజమాని రాజగోపాల్ జీవితాధారంగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.




“జ్ఞానవేల్ ప్రస్తుతం ఈ విషయంపైనే మోహన్‌లాల్‌తో చర్చలు చేస్తున్నారు. చదువు లేకపోయినా.. శరవణ భవన్ రెస్టరెంట్‌ల వ్యవస్థాపకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రాజగోపాల్.. తన జాతకాల పిచ్చి వల్ల ఒక మహిళ జీవితం నాశనం కావడానికి కారణమయ్యారు. ఇప్పుడు ఈ కథనే వెండితెరపైకి తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తున్నారు దర్శకుడు. దీనికి ‘దోశ కింగ్’ అనే పేరు పరిశీలనలో ఉంద”ని మోహన్‌లాల్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## నాపై ఇంత శత్రుత్వం ఎందుకు?

తనతో పాటు.. తన కార్యనిర్వాహక కమిటీలోని ఇతర సభ్యులను చాలా మంది శత్రువుల్లా చూస్తున్నారని అంటున్నారు అగ్రహీరో మోహన్‌లాల్. ఆయన అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ) అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇటీవలే అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఎన్నికయ్యారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మోహన్‌లాల్ తాను ఆ పదవి నుంచి తప్పుకోవడానికి దారితీసిన పరిస్థితుల గురించి మాట్లాడారు. “అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైన సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలా మంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలా అని అందరూ నన్ను ద్వేషించారని చెప్పడం లేదు. కానీ నాపై ఇంత శత్రుత్వం ఎందుకో అర్థం కావడం లేదు. నాతో పాటు రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీలోకి వస్తారా? లేదా? అనేది పూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడం గొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేక పోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. ‘అమ్మ’కు మద్దతు ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధమే” అని అన్నారు.

# మొదటి ఫీమేల్ సూపర్ హీరోగా గుర్తింపు..

## ఎంతో గర్వంగా ఉంది - కల్యాణి ప్రియదర్శన్



‘లోక చాప్టర్ 1: చంద్ర’ (తెలుగులో కొత్త లోక) చిత్రంతో థియేటర్లలో కల్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు వసూలు చేస్తోంది. దీనిపై కల్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. “మలయాళంలో ‘లోక చాప్టర్ 1: చంద్ర’ భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారు. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. ‘లోక చాప్టర్ 1: చంద్ర’ మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగింది” అని కల్యాణి ప్రియదర్శన్ చెప్పారు.

### రూ.30 కోట్ల సినిమా.. రూ.200 కోట్లు వసూలు

డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగో మలయాళ చిత్రంగా

# మరో ఆసక్తికర ప్రాజెక్ట్ ప్రకటించిన నాగవంశీ




పురాణాలు, ఇతిహాస కథలను తెరకెక్కిస్తూ దర్శక నిర్మాతలు హిట్‌లు అందుకుంటున్నారు. ఇండస్ట్రీలో ఇప్పుడిదే లేటెస్ట్ ట్రెండ్‌గా మారింది. ఇటీవల ‘మహావతార్ నరసింహ’ బ్లాక్‌బస్టర్‌గా నిలిచి చరిత్ర సృష్టించింది. ఈతరహాలోనే టాలీవుడ్ నిర్మాత నాగవంశీ తాజాగా మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు.‘వాయుపుత్ర’ పేరుతో దీన్ని చందూ మొండేటి తెరకెక్కించనున్నట్లు నాగవంశీ చెప్పారు. ఇది కేవలం సినిమా మాత్రమే కాదని ఓ అద్భుతమైన పవిత్ర దృశ్య కావ్యమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది దసరాకు దీన్ని విడుదల చేయనున్నట్లు చెప్పారు. ‘మన చరిత్ర, ఇతిహాసాలు, పురాణాల్లోని గొప్ప కథతో ఇది వస్తోంది. త్రీడీ యానిమేషన్‌లో ఒకేసారి 5 భాషల్లో విడుదలవుతుంది’ అంటూ పోస్టర్‌ను షేర్ చేశారు హనుమంతుడి జీవిత కథగా ఇది రానున్నట్లు పోస్టర్ ఆధారంగా తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చెప్పారు.ఇప్పటికే నాగవంశీ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ఎన్టీఆర్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ మైథలాజికల్ సినిమాను ప్రకటించారు. భారీ స్థాయిలో దీన్ని రూపొందించనున్నట్లు తెలిపారు. ‘త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నా. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం” అని ఈ ప్రాజెక్ట్‌ను ఉద్దేశించి ఇటీవల నాగవంశీ మాట్లాడారు. ఇప్పుడు దీనికంటే ముందే ‘వాయుపుత్ర’ రానున్నట్లు తెలుస్తోంది.




# తండ్రైన వరుణ్ తేజ్.. మగబిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి

నటుడు వరుణ్ తేజ్ తండ్రి అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా ‘మన శంకరవరప్రసాద్‌గారు’ సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు.తాము తల్లిదండ్రులం కానున్నట్లు వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ‘జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్’ అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీలు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు.నిన్న ఐశ్వర్యారాయ్.. నేడు అభిషేక్ బచ్చన్: ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన దంపతులు లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో ‘మిస్టర్’ సినిమా కోసం వరుణ్ - లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు.

# ఏటిగట్టున పోరాటం

రెండేళ్లుగా ‘సంబరాల ఏటిగట్టు’ సినిమాపైనే దృష్టి పెట్టి కష్టపడుతున్నారు యువ కథానాయకుడు సాయిదుర్గా తేజ్.



దాదాపు రూ.125 కోట్ల వ్యయంతో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రమిది. విజయవంతమైన ‘హను - మాన్’ తర్వాత ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్ కె.పి. దర్శకుడు. దసరాకి విడుదల చేయడమే లక్ష్యంగా చిత్రీకరణ చేసుకున్నా... ఇటీవల పరిశ్రమలో జరిగిన సమ్మె కారణంగా వాయిదా పడింది. తదుపరి విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు నిర్మాతలు. ఈ నెలలోనే ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్స్ నేతృత్వంలో ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించనున్నట్లు సినీ వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపాయి. ఇందులో సాయి దుర్గా తేజ్‌ని ఢీ కొట్టే శక్తిమంతమైన ప్రతినాయకుడి పాత్రలో బాలీవుడ్‌కి చెందిన ఓ స్టార్ నటుడు కనిపించనున్నారు. జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవికృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: వెట్రి పళనిసామి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, కూర్పు: నవీన్ విజయకృష్ణ.

# బాల్యం నేర్పించింది అదే!



“నేను బాల్యంలో పది పాఠశాలలు మారాను. అదే నాకు ఈరోజు ఎక్కడైన సర్దుకుపోయే సామర్థ్యాన్ని ఇచ్చింద”ని అంటోంది కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్. ‘మేరే హస్బెండ్ కీ బీవీ’ సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రేక్షకుల్ని పలకరించిందీమె. ప్రస్తుతం అజయ్ దేవగణ్‌తో కలిసి ‘దే దే ప్యార్ దే 2’తో బిజీగా గడుపుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ మాట్లాడుతూ.. “మాది ఆర్మీ నేపథ్యమున్న కుటుంబం. దీంతో చిన్నప్పుడు దాదాపు10 పాఠశాలలు మారాల్సి వచ్చింది. ఆ జీవితమే ఇప్పుడు సర్దుకుపోయే మనస్తత్వాన్ని, భిన్న సంస్కృతులున్న వ్యక్తులతో తొందరగా కలిసిపోయేలా చేసింది. సినిమా షూటింగ్ కోసం ఇంటికి దూరంగా ఉన్నప్పుడు కూడా.. కుటుంబం సభ్యులను మిస్ అవుతున్నట్లు అనిపించదు. ఎందుకంటే అన్ని విషయాల పట్ల బలంగా, ధైర్యంగా ఉండేలా బాల్యం నాకు నేర్పింద”ని చెప్పుకొచ్చింది.

# శర్వానంద్ కొత్త అధ్యాయం

నటుడిగానే కాదు, సినీ నిర్మాణంలోనూ పట్టు సంపాదించారు కథానాయకుడు శర్వానంద్. ఆయన గతంలో కొన్ని సినిమాలకి నిర్మాతగా వ్యవహరించారు. ఆ ప్రయాణంలో మరో కొత్త అధ్యాయానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఓంఐ పేరుతో కొత్త బ్రాండ్‌ని ప్రారంభించారు. సినీ నిర్మాణాలతోపాటు, వెల్‌నెస్, హాస్పిటాలిటీ రంగాల్లోనూ ఈ బ్రాండ్‌పై ఉత్పత్తుల్ని తీసుకు రానున్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చేతులమీదుగా మంగళవారం ఓంఐ బ్రాండ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా శర్వానంద్ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందిస్తూ... “ఓంఐ ఒక బ్రాండ్ మాత్రమే కాదు, రాబోయే తరాల్ని చేరుకునే ఓ విజన్. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కళాకారులు, సృజనాత్మక మనస్సుల్ని ఒక వేదికపైకి తీసుకొచ్చి వారికి ఓ గొంతుకనిస్తూ... సత్యం, సమన్వయం, మానవ అనుబంధాల్ని ప్రతిబింబించే కథలు చెబుతుంది. ఆరోగ్యం, నిలకడైన జీవన విధానాన్ని ముందుకు తెచ్చే లక్ష్యంతో పనిచేస్తుంద”ని పేర్కొన్నారు.